క్లుప్తంగా

నాగంపేట్ వాసికి జ్యోతీబాపూలే అవార్డు



బాల్కొండ: ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన సుంకే విక్రమ్ మహాత్మ జ్యోతీబాపూలే జాతీయ అవార్డు అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి కాన్ఫరెన్స్‌లో బీఎస్పీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు.

జూట్ బ్యాగులు వాడాలి



ఆర్మూర్‌టౌన్: ప్రజలు జూట్ బ్యాగులను వాడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య అన్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్లో బుధవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులకు, ప్రజలకు ప్లాస్టిక్ బ్యాగులను వాడొద్దని అవగాహన కల్పించారు. మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన జూట్ బ్యాగులను కొనుగోలు చేయాలని వ్యాపారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు ఆకుల రాము, రంగన్న, గంగమోహన్ చక్రు, డార్లింగ్ రమేష్, సానిటరీ ఎస్సై మహేష్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయాలి



పెర్కిట్: అవసరమైన పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు అందే విధంగా చూడాలని జిల్లా టీకాల అధికారి అశోక్ సూచించారు. ఆర్మూర్ మండల గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ శిశువుల వివరాలను ముందుగానే సిద్ధం చేసుకుని ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. డీడీఎం తరుణ్, ఆరోగ్య కార్యకర్తలు విజయ, జక్కుల మోహన్ పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో పశువుల సంత ప్రారంభం



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం పశువుల సంత ప్రారంభమైంది. మేకలు, గొర్రెలు, దేశీ కోళ్లు, చేపలు, ఆవులు, బర్రెలు, ఎడ్లు విక్రయిస్తారు. ప్రతి బుధవారం సంత జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులు కోరారు. వీడీసీ అధ్యక్షుడు ఆనంద్, జీపీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శ్రీరాముల మురళి, బైకాని మహేష్, ఆకుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాహు మహరాజ్‌కు నివాళి



వేల్పూర్: వేల్పూర్ మండలం రామన్నపేట్‌లో బుధవారం సాహు మహరాజ్ జయంతిని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆటోట్రాలీకి నిప్పు



నవీపేట: మండల కేంద్రానికి చెందిన వ్యాపారి కొండ అశోక్‌కు చెందిన ఆటోట్రాలీ దుండగులు మంగళవారం రాత్రి నిప్పంటించారని ఎస్సై యాదగిరిగౌడ్ బుధవారం తెలిపారు. ఆటో పాక్షికంగా దహనమైందని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.



ముప్కాల్‌లో మాట్లాడుతున్న ఎస్సై భాస్కరాచారి



ఆర్మూర్‌లో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు, పోలీసులు



ఏర్గట్ల జూనియర్ కళాశాలలో మానవహారం

డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు



రుద్రూర్ మండల కేంద్రంలో...



బోధన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాక్షి, నెట్‌వర్క్: యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని పోలీసులు సూచించారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్‌కు బానిసలై అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ర్యాలీలో విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను వివరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్నా.. రవాణా చేసిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు మత్తు పదార్థాల నిర్మూలనపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.



నవీపేటలో ..



పెర్కిట్‌లో ..



నందిపేటలో..

పసుపు మొక్కల పంపిణీ



రైతులకు పసుపు మొక్కలను అందజేస్తున్న శాస్త్రవేత్తలు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన స్థానంలో బుధవారం రైతులకు పసుపు మొక్కలను పంపిణీ చేశారు. ప్రధాన శాస్త్రవేత్త మహేందర్, శాస్త్రవేత్త శ్రీనివాస్‌గౌడ్ తమ పరిశోధన పర్యవేక్షణలో పోట్రే పద్ధతిలో కోకోపిట్(మాగిన కొబ్బరి పీచు)లో ఒంటి కన్ను విత్తన దుంపలతో మొక్కలను పెంచారు. అధిక కుర్కుమిన్ కలిగిన, దుంపకుళ్లు తట్టుకునే రకాలైన సేలం బీఆర్ఎస్–2, రాజాపురి, రాజేంద్ర సోనియా, ప్రగతి, దుగ్గిరాల ఎరుపు, పీతాంబర్ వంగడాలతో పసుపు మొక్కలను పెంచారు. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మహబూబాబాద్ జిల్లాల నుంచి రైతులు వచ్చి మొక్కకు రూ.1 చొప్పున చెల్లించి తీసుకెళ్లారు. ఒక్కో రైతుకు 3 వేల నుంచి 5 వేల వరకు మొక్కలు ఇచ్చినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి మదుసూధన్, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ పస్క నర్సయ్య అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల నివేదికలను చదివి వినిపించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, శాఖల పనితీరుపై సమీక్షించారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనుండటంతో అధికారులు వారిని సన్మానించారు. సమావేశంలో జెడ్పీటీసీ సంతోష్, వైస్ ఎంపీపీ మోతె భోజకళ చిన్నారెడ్డి, ఎంపీడీవో సాయిరాం, ఎంపీవో శ్రీనివాస్, ఎంఈవో రాజా గంగారాం, ఏవో హరికృష్ణ, ఎంపీటీసీలు యాల్ల రాజ్ కుమార్, మంథని గంగారాం, హన్మండ్లు, ఎంసీ గంగారెడ్డి, దేగాం ఎర్రవ్వ, లినిత మహేష్, మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పస్క నర్సయ్య

వేలాడుతున్న విద్యుత్ తీగలు

- పట్టించుకోని అధికారులు
- ఆందోళనలో రైతులు

బాల్కొండ: పంట పొలాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. ముప్కాల్ మండలం నల్లూర్ జాతీయ రహదారి 44 నుంచి పెద్దవాగు రోడ్డు వెంబడి ఉన్న వ్యవసాయ భూముల్లో తీగలు చేతికందే ఎత్తులో ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దున్నే సమయం, కోతల సమయంలో యంత్రాలకు ఆ వైర్లు తాకుతున్నాయని అన్నదాతలు పేర్కొంటున్నారు. తీగలను సరి చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు సంభవించక ముందే అధికారుల స్పందించి వేలాడుతున్న తీగలను సరిచేయాలని కోరుతున్నారు.



వేలాడుతున్న తీగలను చూపుతున్న రైతు

సరి చేయాలి

కరెంట్ వైర్లు కిందకు ఉన్నాయని చెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరుగుతాయని భయమేస్తోంది. వేలాడుతున్న తీగలను సరి చేయాలి.
– గడ్డం చిన్న గంగారెడ్డి, రైతు

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

బోధన్‌టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మెరుగైన వసతులు కల్పించాలని ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ సెక్రెటరీ అమృత్‌వారీ డిమాండ్ చేశారు. బుధవారం విద్యాసంస్థలు బంద్‌లో భాగంగా ఆర్డీవో పరిపాలనాధికారికి ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మొగులాజీ, నవీన్, అనిల్, సిద్దు, విలాస్, సాయి ఉన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఏబీవీపీ బంద్ విజయవంతం

వర్ని: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఇచ్చిన పాఠశాలల బంద్ బుధవారం విజయవంతమైంది. చందూర్, మోస్రా, వర్ని మండలాల్లో పాఠశాలను మూసి ఉంచి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలను మూసి వేయించినందుకు వర్ని పోలీసులు ఏబీవీపీ కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతమైందని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, హరినాథ్, ప్రమోద్, హరీష్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



వర్నిలో తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

భూసార పరీక్షలతో మేలు



బాల్కొండ: భూసార పరీక్షలతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని బాల్కొండ ఏవో మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైతులతో కలిసి మట్టి నమూనలను ఆయన సేకరించారు. ఆయన మాట్లాడుతూ.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో భూసార పరీక్షల కోసం బాల్కొండ మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలంలో ఐదు ఎకరాలకు ఒక నమూన చొప్పున 2,120 మట్టి నమూనాలను సేకరిస్తామన్నారు. అందుకు రైతులు సహకరించాలని కోరారు. ఏఈవో రేష్మా, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిష్ మార్కెట్‌కు నిధులు మంజూరు చేయండి



ఆర్మూర్: డొంకేశ్వర్‌లో ఫిష్ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామ గంగపుత్ర సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమ కోరికను తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో డొంకేశ్వర్ బీజేపీ మండలాధ్యక్షుడు పోతుగంటి సురేందర్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పిప్పెర సాయిలు, గూండ్ల కుమ్మరి సాగర్, చిత్రం భూమేష్, ఉప్పరి నర్సయ్య, భామని పోశెట్టి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన లిఫ్ట్ పనులు

మాక్లూర్: బొంకన్‌పల్లి లిఫ్ట్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ధర్మోరా చెరువులోని గుత్ప ఎత్తిపోతల నీటి ఆధారంగా వెయ్యి ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యంగా బొంకన్‌పల్లి మినీ లిఫ్ట్ నిర్మిస్తున్నారు. మండలంలోని బొంకన్‌పల్లి, ముల్లంగి(బి) గ్రామాల రైతుల కోరిక మేరకు జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ప్రత్యేక శ్రద్ధతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించారు. రూ.11.70 కోట్లు నిధులు మంజూరయ్యాయి. రెండేళ్ల క్రితం ధర్మోరా చెరువు లక్మాపూర్ గ్రామం గుత్ప ఎత్తిపోతల పంప్‌హౌస్–1 వద్ద పనులు ప్రారంభించారు. రాంపూర్ గ్రామం వరకు పైప్‌లైన్ వేసి ఆపేశారు. మరో 3 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయాల్సి ఉంది. బొంకన్‌పల్లి బొడగుట్ట వద్ద కాల్వలో నీరు ఎత్తి పోస్తే అక్కడి నుంచి రెండు గ్రామాల రైతులకు కాల్వల ద్వారా నీరు అందుతుంది. గతంలో పనులు పరిశీలించిన అధికారులు మే నెలలో ఎత్తిపోతల పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తెస్తామని చెప్పారు. జూన్ ముగింపునకు వచ్చినా పనులు కాకపోవడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



కొనసాగుతున్న పంప్‌హౌస్ పనులు

పనులు వేగంగా చేయాలి

లిఫ్ట్ పనులు పూర్తి చేయటంలో ఇప్పటికే ఆలస్యం అయింది. జూన్‌లో పంటలకు నీరందిస్తారని భావించాం. పనులు ఇప్పట్లో పూర్తయ్యేలా కన్పించటం లేదు. మిగిలిపోయిన పనులను వేగంగా పూర్తి చేయాలి.
– నీరడి కిష్టయ్య, రైతు, బొంకన్‌పల్లి

పూర్వ ప్రాథమిక విద్యపై శ్రద్ధ పెట్టాలి



శిక్షణ కార్యక్రమానికి హాజరైన అంగన్‌వాడీ టీచర్లతో మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు

పెర్కిట్(ఆర్మూర్): చిన్నారులకు బోధించే పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. పెర్కిట్ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో రివైజ్డ్ ప్రీస్కూల్‌పై బుధవారం అంగన్వాడీ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 2030 వరకు నూతన జాతీయ విద్యా విధానం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, మున్సిపల్ డీఈ భూమేష్, మాస్టర్ ట్రైనర్స్ రేఖ, శ్రీదేవి, సూపర్‌వైజర్లు రమ, మాధవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు కమ్మర్‌పల్లి తైబజార్ వేలం

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శాంతికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాపారులు రూ.10 వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు



బోధన్‌టౌన్: బోధన్ గాంధీ పార్కు రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రిచడానికి పోలీసులు బుధవారం బారికేడ్లను ఏర్పాటు చేశారు. రైల్వేగేట్ పడ్డప్పుడల్లా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఇందులో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామని సీఐ చందర్ రాథోడ్ తెలిపారు.

మరుగుదొడ్లు నిర్మించండి

బోధన్‌టౌన్: పట్టణంలోని రాకాసీపేట్ గోసంబస్తీ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని బీఆర్ఎస్ నాయకుడు గంగాధర్ గౌడ్ కోరారు. బుధవారం ఆర్డీవో పరిపాలనాధికారికి ఈ మేరకు వినతి పత్రం అందించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మంజూరైన నిధులతో పాఠశాలలో కొన్ని పనులు చేశారని, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేకపోవడంతో నిర్మించలేదన్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

విద్యార్థులకు యూనిఫాంల అందజేత



పెర్కిట్: ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం నుంచి సరఫరా అయిన యూనిఫాంలను అందజేశారు. స్థానిక ఎంపీటీసీ లినితా మహేష్, ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్, ఎంఈవో రాజ గంగారాం ముఖ్య అతిథులుగా హాజరై యూనిఫాంలను అందజేశారు. అలాగే పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయుడు రాజేందర్‌ను సన్మానించారు. ఉపాధ్యాయులు జగదీశ్వర్, కృష్ణారెడ్డి, లింబాద్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల వితరణ



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వీడీసీ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను అందజేశారు. వీడీసీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. హెచ్‌ఎం రవీందర్, వీడీసీ సభ్యులు ఆకుల లక్ష్మణ్, రవి, శ్రీనివాస్, రాజన్న, ఎండీ సాజీద్, ఉపాధ్యాయులు మోహన్, విఠల్, శోభ, లింబాద్రి, భాను ప్రకాశ్, గంగామోహన్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో..



వేల్పూర్: వేల్పూర్ బీసీ కాలనీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బుధవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి యువసేన సభ్యులు నోట్‌బుక్స్ వితరణ చేశారు. 29 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు అందజేశారు. జిల్లా ఆర్‌టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, ఆత్మ కమిటీ చైర్మన్ నోముల రవీందర్, శ్రీనివాస్‌గౌడ్, మొండి అశోక్, నవీన్, హెచ్‌ఎం పెంటన్న పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కోటగిరి(రుద్రూర్): హైదరాబాద్‌లో 7న నిర్వహించే దండోర రజోత్సవాల కరపత్రాలను కోటగిరిలో బుధవారం కోర్ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, దేగాం సాయిలు, నాగేశం తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	కల్కి-2898 (తెలుగు) - 6.00, 9.35, 1.10, 7.50, 11.20 మహారాజ (తెలుగు)-4.45
స్క్రీన్-2 –	కల్కి-2898 (తెలుగు) - 5.30, 9.00, 12.30, 4.00, 7.30, 11.00
స్క్రీన్-3 –	కల్కి-2898 (తెలుగు) - 5.40, 9.10, 12.40, 4.10, 7.40, 11.10
స్క్రీన్-4 –	కల్కి-2898 (తెలుగు) - 5.50, 9.20, 12.50, 4.20, 7.50, 11.20